# పెద్ద తిప్ప సముద్రం ఎంపిడివో కార్యాలయం ముందు ఉద్రిక్తత

అన్నమయ్య అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లి నియోజకవర్గం, పెద్దతిప్ప సముద్రం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు భారీగా మోహరించారు. తంబళ్ళపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జయ చంద్రారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేసారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో జరగాల్సిన సర్వసభ్య సమావేశాన్ని తెలుగుదేశం కార్యకర్తల అడ్డుకుంటారని ముందస్తుగా ఐదు గంటలకే ఎంపీడీవో కార్యాలయంకి వెళ్లి వైసిపి ఎంపీటీసీ సభ్యులు తాళాలు వేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వైకాపా ప్రభుత్వంలో వీరు దొంగ చాటున ఎంపీటీసీలయ్యారు కానీ ప్రజల చేత ఎన్నుకోబడిన వారు కాదని వీరు ఎంపీటీసీ సభ్యులుగా అనర్హులని వీరందరూ వెంటనే రాజీనామా చేసి ప్రజల్లోకి వెళ్లి ప్రజల చేత ఎన్నుకోబడి మీటింగ్ ఏర్పాటు చేసుకోవాలని లేనిపక్షంలో ఈ సర్వసభ్య సమావేశాన్ని ఎప్పుడు అడ్డుకుంటామని తెదేపాశ్రేణులు హెచ్చరించారు.

RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిటి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386     85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 04 సంచిక : 93     గురువారం 08-08-2024     పేజీలు :04 వెల:రూ.2.00

# చేనేత వస్త్రాలపై జీఎస్టీ తొలగించేందుకు చర్యలు.. లేకపోతే రియింబర్స్‌మెంట్ ఇస్తా : చంద్రబాబు



అమరావతి : ఏపీలో చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేవరకు అండగా ఉంటామని సీఎం చంద్రబాబు అన్నారు. చేనేత వస్త్రాల పై జీఎస్టీ(ఊూ) తొలగించేందుకు కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటానని, లేకపోతే రియింబర్స్‌మెంట్ ఇస్తామని ప్రకటించారు. విజయవాడలోని మేరీస్ స్టెల్లా కళాశాలలో బుధవారం జరిగిన జాతీయ చేనేత దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.చేనేతలకు గతంలో ఇచ్చిన పథకాలన్నింటినీ వైఎస్ జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. చేనేత శాఖల్లో సంస్కరణలు తీసుకొచ్చి ఆదుకుంటామని పేర్కొన్నారు. టీడీపీ బడుగు, బలహీనవర్గాల పార్టీ అని వారి రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకువస్తామని ప్రకటించారు. బడ్జెట్‌లో బీసీ సబ్‌ప్లాన్ కు రూ. లక్షా 50వేల కోట్లు పెట్టామని వెల్లడించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తామని చెప్పారు. అట్టడుగు వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా , సామాజికంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. చట్టసభల్లో వెనుకబడిన తరగతుల వారికి 33శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో చట్టం కోసం ప్రయత్నిస్తామని అన్నారు. రాబోయే నామినేటెడ్ పోస్టులోనూ బీసీలకు న్యాయం చేస్తామన్నారు. తమ ప్రభుత్వం స్పీకర్‌గా బీసీకే ఇచ్చామని, మంత్రివర్గంలో బీసీలకే ప్రాధాన్యం కల్పించామని తెలిపారు.మెగా డీఎస్సీ లో 16347 ఉద్యోగాలు ఇవ్వబోతున్నామని తెలిపారు. ల్యాండ్ అండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశామని తెలిపారు. ఈనెల 15న 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామని తెలిపారు. అన్నదానం చేసే దాతలు అన్న క్యాంటీన్లు ఉపయోగించుకోవాలని సూచించారు. యువత నైపుణ్యం పెంచడానికి స్కిల్ సెంటర్లు ప్రారంభిస్తామని అన్నారు. ప్రయత్నాలతో ఆర్థిక అసమానతలు తొలగించడం సాధ్యమేనని అన్నారు. చేనేత కార్మికుల ఆరోగ్య బీమా కోసం రూ.10 కోట్లు మంజూరు చేస్తానని అన్నారు.

# కీలక నిర్ణయాలు తీసుకున్న ఏపీ కేబినెట్ .. అక్టోబర్ మొదటి తేదీ నుంచి నూతన ఎక్సైజ్ పాలసీ : మంత్రి పార్థసారథి



అమరావతి : ఏపీ మంత్రివర్గ సమావేశం కీలక తీర్మానాలు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. దాదాపు మూడు గంటల పాటు జరిగిన సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.అక్టోబర్ 1వ తేదీ నుంచి నూతన మద్యం విధానంఅమలులోకి తీసుకురానున్నామని మంత్రి పొలుసు పార్థసారథి మీడియా సమావేశంలో వెల్లడించారు. అల్పదాయ వర్గాలకు నాణ్యమైన మద్యాన్ని అందుబాటులో ధరలకు అందించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుందన్నారు. 2019-24 కాలంలో వైఎస్ జగన్ అమలు చేసిన మద్యం పాలసీ వల్ల ఏపీకి 18,860 కోట్ల నష్టం జరిగిందని వెల్లడించారు.పట్టాపుస్తకంపై జగన్ ఫోటో బదులు రాజముద్ర, క్యూఆర్‌తో కూడిన పట్టా పుస్తకం అందజేయాలని సమావేశం తీర్మానించింది. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించేందుకు రానున్న మూడు నెలల పాటు రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించాలని నిర్ణయించింది. నంద్యాల జిల్లా సున్నిపెంట గ్రామ పంచాయతీ కేటాయించిన 280 ఎకరాల భూమిని రద్దు చేస్తూ ఆ భూమిని శ్రీశైలం ఆలయ విస్తరణకు కేటాయించేందుకు నిర్ణయించిందని మంత్రి వివరించారు. మున్సిపల్, పంచాయతీ పరిధిలో ఇద్దరికి మించి ఉన్న పిల్లల తల్లిదండ్రులు ఎన్నికల్లో పోటీ చేయడం , తీసుకొచ్చిన చట్ట సవరణ రద్దుకు మంత్రి మండలి సమావేశం ఆమోదం తెలిపింది. ఫిష్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీల కు ఇంతకు ముందు ఇచ్చిన జీవోలను రద్దు చేసి, మత్స్య సంపదను పెంచడానికి, మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచడానికి నిర్ణయం తీసుకుందని వెల్లడించారు.మెడికల్ కళాశాలలో ఫేజ్ -1 కింద విజయనగరం, ఏలూరు, రాజమహేంద్రవరం, మచిలీపట్నం , నంద్యాలలో మెడికల్ కళాశాలకు మంజూరైన సీట్లు పెంచాలని , పోస్టులకు అదనంగా మరో 380 పోస్టుల భర్తీ చేయాలని సమావేశం నిర్ణయించిందని తెలిపారు. ఫేజ్ -2 కింద పాడేరు, మార్కాపురం, పులివెందుల, ఆదోని, మదనపల్లి నూతన కళాశాలలో వంద సీట్లతో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ తో ప్రారంభించాలని నిర్ణయం తీసుకుందని తెలిపారు. మావోయిస్టులపై మరో ఏడాది నిషేధం విధించేలా కేబినెట్ తీర్మానించిందని మంత్రి పార్థసారథి వెల్లడించారు.

# దేవాన్ష్‌కు ఆరుగురు సెక్యూరిటీని ఎలా పెట్టారు.. చంద్రబాబును నిలదీసిన అంబటి రాంబాబు




అమరావతి : వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు ఏదైనా జరిగితే కూటమి ప్రభుత్వానిదే బాధ్యత అని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఎస్ఆర్‌సీ రిపోర్టు రాకుండానే వైఎస్ జగన్ సెక్యూరిటీని ప్రభుత్వం తీసేసిందని మండిపడ్డారు. జగన్ ఓడిపోయాడు.. కానీ చావలేదని స్వయంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడారని.. ఇలాంటి పరిస్థితుల్లోనే సెక్యూరిటీ కోసం కోర్టుకు వెళ్లామని చెప్పారు.వైఎస్ జగన్ సెక్యూరిటీపై కూటమి నేతలు విచిత్రమైన ప్రచారం చేస్తున్నారని అంబటి రాంబాబు అన్నారు. చంద్రబాబు జ్ఞానాన్ని కోల్పోయి మాట్లాడుతున్నారని, కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అబద్ధాన్ని పదే పదే చెబితే నిజమైపోదని తెలిపారు. జగన్‌కు ఎక్కువ భద్రత ఉన్నట్లుగా గోబెల్స్ ప్రచారం చేశారని అన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 986 మంది సెక్యూరిటీ ఉన్నారని ప్రచారం చేశారని గుర్తుచేశారు. అప్పట్లో జగన్‌కు ఉన్నది కేవలం 139 మంది సెక్యూరిటీనే అని స్పష్టం చేశారు.నారా లోకేశ్ కూడా జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. 10 మంది సాయుధ గార్డులతో సెక్యూరిటీ ఉన్నారని, కాన్వాయ్‌లో రెండు మూడు బుల్లెట్ ప్రూఫ్ కార్లు ఉన్నాయని మాట్లాడుతున్నారని అన్నారు. జగన్ కాన్వాయ్‌లో ల్యాండ్‌క్రూజర్ కార్లు ఉన్నాయని లోకేశ్ అంటున్నారని.. ల్యాండ్ క్రూజర్ ఎక్కడుందో చూపించాలని లోకేశ్‌కు సవాలు విసిరారు. ఒక డొక్కు బుల్లెట్ ప్రూఫ్ కారు మాత్రమే ఇచ్చారని చెప్పారు. అలిపిరి ఘటన తర్వాత చంద్రబాబు ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ తెచ్చుకున్నారని అన్నారు. ఆయన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దాన్ని ఎవరూ తగ్గించమని కోరలేదని పేర్కొన్నారు. మరి ఇప్పుడు వైఎస్ జగన్ సెక్యూరిటీని ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు.కక్ష సాధింపు చర్యతో వ్యవహరించవద్దని కూటమి ప్రభుత్వానికి అంబటి రాంబాబు హితవు పలికారు. మాజీ ముఖ్యమంత్రికి ఇవ్వాల్సిన సెక్యూరిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైఎస్ జగన్ భద్రత తగ్గించడం వల్ల ఏదైనా జరిగితే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. హైదరాబాద్‌లో చంద్రబాబు ఇంటి ముందు ఇప్పటికీ ప్రవేశం లేదని ఆయన గుర్తుచేశారు. కానీ వైఎస్ జగన్ ఇంటి ముందు రోడ్డును తెరిచి జనాలను పంపిస్తున్నారని అన్నారు. చంద్రబాబు మనుమడు దేవాన్ష్‌కు కూడా ఆరుగురు సెక్యూరిటీని ఎలా పెట్టారని ప్రశ్నించారు. దీనికి చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ప్రకాశం బ్యారేజీకి పోటెత్తిన వరద.. 70 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

అమరావతి : ప్రకాశం బ్యారేజీకి వరద పోటెత్తుతుంది. శ్రీశైలం నాగార్జునసాగర్, పులిచింతలప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో ఆ నీరు ప్రకాశం బ్యారేజీకి వచ్చి చేరుతుంది. దీంతో బ్యారేజీ అధికారులు 70 గేట్లు ఎత్తి దిగువకు 73,227 క్యూసెక్కులు, ఉప కాలువల ద్వారా మరో 13,477 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాయంత్రం వరకు లక్షన్నర క్యూసెక్కుల నీటిని విడుదల చేసే అవకాశముంది.ప్రకాశం బ్యారేజీ గేట్లు ఎత్తడం వల్ల కృష్ణా ఎన్టీఆర్ జిల్లాల్లోని తీర ప్రాంత గ్రామల ప్రజలను అప్రమత్తం చేశారు. అధికారులు ఎప్పటికప్పుడూ వరద నీటిని అంచనా వేస్తూ ప్రజలకు పలు సూచనలు చేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో రాత్రి కురిసిన భారీ వర్షం కురిసింది. దీంతో విజయవాడలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి.

# అందుకే చేనేత వస్త్రాలు ధరిస్తున్నా : పవన్ కల్యాణ్

అమరావతి : అతిపెద్ద అసంఘటిత రంగాల్లో ఒకటైన చేనేత పరిశ్రమ ను ఆదుకోవడానికి ఏపీ కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. చేనేత రంగానికి జీవం పోయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు.చేనేత వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటానని గతంలోనే చెప్పానని, చెప్పినట్లే చేనేత వస్త్రాలు ధరిస్తున్నానని వెల్లడించారు. యువత, ఉద్యోగులు కూడా చేనేత వస్త్రాలు ధరించాలని సూచించారు. నేతన్నలు, చేనేత పరిశ్రమకు మా ప్రభుత్వం భరోసా ఇస్తుందని వివరించారు.సీఎం చంద్రబాబు విజయవాడలోని మేరీస్ స్టెల్లా కళాశాలలో జరిగిన జాతీయ చేనేత దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేతలకు గతంలో ఇచ్చిన పథకాలన్నింటినీ వైఎస్ జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. చేనేత శాఖల్లో సంస్కరణలు తీసుకొచ్చి ఆదుకుంటామని పేర్కొన్నారు.ఏపీలో చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేవరకు అండగా ఉంటామనిచేనేత వస్త్రాల పై జీఎస్టీ(ఊూ) తొలగించేందుకు కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటానని, లేకపోతే రియింబర్స్‌మెంట్ ఇస్తామని ప్రకటించారు. చేనేత కార్మికుల ఆరోగ్య బీమా కోసం రూ.10 కోట్లు మంజూరు చేస్తానని అన్నారు.




# జగన్‌కు భద్రత కుదింపుపై హైకోర్టులో విచారణ

**బుల్లెట్ ప్రూఫ్ వాహనం రీప్లేస్ చేస్తామన్న ప్రభుత్వం**

**తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా**

అమరావతి,ఆగస్ట్7: తనకు భద్రతను పునరుద్ధరించాలని కోరుతూ మాజీ సీఎం జగన్ వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా జగన్‌కు ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనం రీప్లేస్ చేస్తామని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కండిషన్‌లో ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని ఆయనకు ఇస్తామంది. జగన్ భద్రతా సిబ్బంది సమాచారం ఇస్తే జామర్ ఇస్తామని స్పష్టం చేసింది. దీనిపై కౌంటర్ వేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. తనకు జడ్ ప్లస్ కేటగిరీని కుదించడాన్ని సవాలు చేస్తూ వైఎస్ జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జూన్ 3వ తేదీకి తనకు ఉన్న భద్రతను పునరుద్ధరించాలని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ఏపీ ప్రభుత్వానికి కీలక సూచనలు చేసింది. వైఎస్ జగన్‌కు మంచి బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఎందుకు ఇవ్వడం లేదని ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. జగన్‌కు మరో బుల్లెట్ ప్రూఫ్ వాహనం కేటాయించాలని సూచించింది. జామర్ ఏర్పాటుపై కూడా స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందుకు స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం.. జగన్‌కు జామర్ వెహికల్స్‌ను కూడా కేటాయిస్తామని వివరించింది. మాజీ ముఖ్యమంత్రికి ప్రభుత్వం భద్రత కల్పించాల్సిందేనని స్పష్టం చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం తనకు భద్రతను తగ్గించేశారని, ప్రాణహాని ఉన్నందున ఎన్నికల ఫలితాలకు ముందున్న భద్రతను పునరుద్ధరించాలని కోరుతూ వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తనకు అందించిన భద్రత ప్రాముఖ్యతను జగన్ గుర్తుచేశారు. తన పదవికున్న సున్నితమైన స్వభావం, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా తనకు భద్రత అత్యంత కీలకమని పేరొన్నారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక ఆశ్చర్యకరంగా నెల రోజుల్లోనే తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే భద్రతను తగ్గించారని పిటిషన్‌లో పేరొన్నారు. జడ్ ప్లస్‌గా ఉన్న తన భద్రతను తగ్గించడంతో పాటు భద్రతా సిబ్బంది సంఖ్యను కూడా భారీగా తగ్గించేశారని ఆరోపించారు. ప్రస్తుతం తనకు అన్ని వేళలా కేవలం ఇద్దరు భద్రతాధికారులు మాత్రమే ఉన్నట్టు పేర్కొన్నారు. గతంలో తనకు 139 మంది భద్రతా సిబ్బంది ఉండగా.. దాన్ని 59కి కుదించారని, దీన్ని పునరుద్ధరించాలని జగన్ తన పిటిషన్‌లో కోరారు.



# 12 రాజ్యసభ స్థానాలకు సెప్టెంబర్ 3న ఉప ఎన్నికలు..

**తెలంగాణలో ఒక స్థానానికి పోలింగ్**




న్యూఢిల్లీ : రాజ్యసభలో ఖాళీ అయిన 12 స్థానాలకు ఉప ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. 9 రాష్ట్రాల్లో 12 స్థానాలకు సెప్టెంబర్ 3న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.అస్సాం, బీహార్, హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, త్రిపుర రాష్ట్రాల నుంచి 10 మంది సభ్యులు లోక్‌సభకు ఎన్నిక అయ్యారు. ఇక తెలంగాణ, ఒడిశా నుంచి ఒక్కొక్కరు తమ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం సిద్ధమైంది. కే కేశవరావు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన తర్వాత తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.ఈ ఉప ఎన్నికలకు సంబంధించి ఆగస్టు 14న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఆగస్టు 21. అస్సాం, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, త్రిపుర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ఈ నెల 26వ తేదీలోపు, బీహార్, హర్యానా, రాజస్థాన్, ఒడిశా తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు 27వ తేదీలోపు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు.

# మూడు నెలలకే రాష్ట్రపతి పాలనా

**జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ సోము వీర్రాజు**

విజయవాడ,ఆగస్ట్ 7 ): ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలని పదే పదే వైసీపీ అధినేత వైఎస్ జగన్ డిమాండ్ చేయడంపై బీజేపీ నేత సోము వీర్రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కూడా కాలేదని.. అప్పుడే రాష్ట్రపతి పాలన కోరడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయాంలో చాలా రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధించారని గుర్తుచేసిన సోము వీర్రాజు.. బీజేపీ ఎప్పుడూ అలాంటి ఆలోచన చేయలేదని స్పష్టం చేశారు. ధర్నాలు, నిరసనలు చేయడం మానేసి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని జగన్‌ను కోరారు. ఏపీలో వైసీపీ శ్రేణులు, ప్రజలపై జరుగుతున్న దాడులపై హైకోర్టు, సుప్రీంకోర్టుకు వెళ్తామని వైసీపీ అధినేత జగన్ మంగళవారం తెలిపారు. రాష్ట్రంలోఎందుకు రాష్ట్రపతి పాలన విధించకూడదో న్యాయస్థానాలను అడుగుతామని పునరుద్ఘాటించారు. టీడీపీ నాయకుల దాడిలో గాయపడి విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైసీపీ కార్యకర్తలను జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరవయ్యాయని ఆరోపించారు. జగన్ వ్యాఖ్యలపై తాజాగా సోము వీర్రాజు స్పందించారు.

# సంపాదకీయం

గురువారం 08-08-2024

## మార్కెట్లను ముంచెత్తుతున్న మాంద్యం భయం

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలతో ముగుస్తున్నాయి. ట్రేడింగ్ ప్రారంభం నుంచే భారీ నష్టాలతో మొదలైంది. 2400 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ 2600 పాయింట్ల వరకు నష్టాలను చూసింది.ఇక నిఫ్టీ సైతం ట్రేడింగ్ ప్రారంభం నుంచే నష్టాలు చూసింది. చివర్లో కోలుకుని 24,000కి పైన ముగిసినప్పటికీ మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో 729 పాయింట్ల నష్టంలో 23,983 వద్ద ట్రేడ్ అయింది.గత వారం 25 వేల మార్కును తాకి రికార్డు సృష్టించిన నిఫ్టీ వారం చివర్లో మాత్రం అమ్మకాల తాకిడిని ఎదుర్కొంది.ప్రస్తుతం అంతర్జాతీయంగా వస్తోన్న ప్రతికూల సంకేతాలతో దేశీయ మార్కెట్లూ నష్టాలు చవిచూశాయి. అమెరికా విడుదల చేసిన జులై నెల జాబ్స్ డేటాలో అంచనాల కంటే ఉద్యోగాల కల్పన తగ్గిపోయినట్లు తేలింది.నిరుద్యోగ రేటు మూడేళ్ల గరిష్ఠానికి చేరింది. దీంతో ఆ దేశంలో మాంద్యం భయం మొదలైంది .దీంతో అక్కడి మార్కెట్లు నష్టాలు ఎదుర్కొంటున్నాయి. దీంతోపాటు మిడిల్ ఈస్ట్‌లో జియోపాలిటిక్స్ ప్రమాదకరంగా మారాయి. ఈ భయాలన్నీ ప్రస్తుతం ఆసియా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి.జపాన్ నిక్కీ 225 ఇండెక్స్ ఏకంగా 13 శాతం క్రాష్ అయి ఏడు నెలల కనిష్ఠానికి పడిపోయింది.2011 అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం తర్వాత జపాన్ నిక్కీ ఇంత పెద్ద మొత్తంలో నష్టాలను చూడడం మళ్లీ ఇప్పుడే.తైవాన్‌లోని ప్రధాన స్టాక్ సూచీ కూడా 7.7 శాతం నష్టపోయింది. చిప్ దిగ్గజం టీఎస్ఎంసీ షేర్లు 8.4 శాతం పడిపోయాయి.దక్షిణ కొరియా కోస్పి ఇండెక్స్ 6.6 శాతం పడింది. శాంసంగ్‌తో పాటు చిప్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీలు నష్టాలు పాలయ్యాయి.క్రిప్టోకరెన్సీలు కూడా నష్టాలను ఎదుర్కొన్నాయి. ఒక బిట్ కాయిన్ ధర 53 వేల డాలర్లకు చేరుకుంది. ఫిబ్రవరి నుంచి ఇదే కనిష్ఠ స్థాయి.భారత్, తైవాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, హాంకాంగ్, షాంఘై అన్ని స్టాక్ మార్కెట్లు నష్టాలను నమోదు చేశాయి.స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోతుండటంతో డాలర్ మారకంలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ కూడా జీవన కాల కనిష్ఠ స్థాయిలకు పడిపోయింది.డాలర్ మారకంలో రూపాయి విలువ శుక్రవారం రూ. 83.75గా ఉంటే.. సోమవారం రూ. 83.85 వద్ద ట్రేడైంది.ఇదే సమయంలో బ్యాంకు ఆఫ్ జపాన్ వడ్డీ రేట్లను పెంచడంతో అమెరికా డాలర్‌తో పోలిస్తే యెన్ బలపడింది.విదేశీ ఇన్వెస్టర్లకు టోక్యో స్టాక్స్ మరింత ఖరీదైనవిగా మారాయి.గ్లోబల్ మార్కెట్ల పతనం, అమెరికాలో మాంద్యం భయాలు, జియోపాలిటిక్స్ కారణంగా రూపాయి విలువ పడిపోయిందని విశ్లేషకులు చెప్పినట్లు వార్తా సంస్థ ఏఎన్ఐ పేర్కొంది.అమెరికాలో మాంద్యం భయాలతో భారత్, ఎమర్జింగ్ మార్కెట్ల నుంచి పెద్ద ఎత్తున నిధులు తరలిపోతున్నాయని విశ్లేషకులు చెప్పారు.జులై జాబ్స్ డేటా అంచనాల కంటే తగ్గడంతో అమెరికా సెంట్రల్ బ్యాంకు ఫెడరల్ రిజర్వు వడ్డీ రేట్లకు కోత పెడుతుందని మార్కెట్ వర్గాలు అంచనావేస్తున్నాయి.వాస్తవానికి ఇటీవల బలహీనమోన ఆర్థిక డేటా మధ్య అమెరికాతో పాటు ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్రధాన మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగుతోంది. దీనికి తోడు అమెరికా రానున్న కాలంలో మానిటరీ పాలసీ కింద వడ్డీ రేట్లను వేగంగా సెప్టెంబర్ నుంచి తగ్గిస్తుందనే ఊహాగానాలు ఈ పరిస్థితులకు దారి తీశాయి. అమెరికాలో జూన్ డేటా ప్రకారం ఊహించిన స్థాయిలో ఉద్యోగాల కల్పన కూడా జరగలేదని డేటా వెల్లడించింది. అయితే సెప్టెంబర్ 17-18 మధ్య జరగనున్న సమావేశంలో అర శాతం వడ్డీ రేట్లను ఫెడ్ తగ్గించవచ్చను అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే గోల్డ్ మాన్ సాచ్స్, సిటీ గ్రూప్, జేపీ మోర్గన్ చేజ్ వంటి ప్రముఖ సంస్థలు సైతం సెప్టెంబర్, డిసెంబర్ సమావేశాల్లో వడ్డీ రేట్ల తగ్గింపు ప్రకటన ఉండొచ్చని ఇప్పటికే సూచిస్తున్నాయి. ఏఖ మోర్గాన్ కూడా ఫెడ్ తదుపరి షెడ్యూల్ సమావేశానికి ముందు ఆఫ్-సైకిల్ రేటు తగ్గింపుకు బలమైన అవకాశాన్ని సూచించింది. గ్లోబల్ మార్కెట్లు ఫెడ్ జాగ్రత్త వైఖరికి ప్రతికూలంగా ప్రతిస్పందించాయి. జపాన్ నిక్కీ ఇండెక్స్ సోమవారం 14 శాతానికి పైగా పడిపోయింది. బ్యాంక్ ఆఫ్ జపాన్ బిగుతును కొనసాగిస్తుందనే అంచనాలతో యెన్ ఒక శాతం కంటే ఎక్కువ ర్యాలీ చేసింది. జూ ఫ్యూచర్స్ పడిపోయాయి. ఽడఖ 500 ఫ్యూచర్స్ 2.64 శాతం తగ్గగా, నాస్డాక్ ఫ్యూచర్స్ దాదాపు 5 శాతం తగ్గాయి. చాలా మంది ఈ సారి షెడ్యూల్ మీటింగ్ ముందే ఫెడ్ రేట్ల తగ్గింపుకు వెళ్లొచ్చని బెట్ వేస్తుండగా, బలమైన కారణాలు లేకుండా ఇకపై రేట్లతగ్గింపులను ఆపలేదని నిపుణులు ఊహిస్తున్నారు. ఇదే క్రమంలో వడ్డీ రేట్లను రెండు దశాబ్దాల గరిష్ఠ స్థాయిలో ఉంచాలన్న ఫెడ్ నిర్ణయం వల్ల ఆర్థిక వ్యవస్థ మరింత మందగించే ప్రమాదం ఉందన్న ఆందోళనలు కూడా పెరుగుతున్నాయి.ఈ క్రమంలో గోల్డ్‌మన్ సాచ్స్ ఆర్థికవేత్తలు వచ్చే ఏడాది అమెరికా మాంద్యం సంభావ్యతను 15 శాతం నుంచి 25 శాతానికి పెంచారు. అయితే తిరోగమనానికి భయపడకుండా ఉండటానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా చెడు వార్తల కారణంగా బేర్స్ రంగంలోకి దిగటంతో గ్లోబల్ మార్కెట్లు కుదేలవుతున్నాయని స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ రీసెర్చ్ హెడ్ సంతోష్ మీనా పేర్కొన్నారు. జపాన్‌లో వడ్డీ రేటు పెంపు తర్వాత, రివర్స్ యెన్ క్యారీ ట్రేడ్ భయం ప్రారంభ ఉత్ప్రేరకంగా నిలవగా.. అమెరికాలో అత్యంత పేలవమైన జాబ్ డేటా మాంద్యం ఏర్పడుతుందనే భయాలను మరింతగా పెంచిందని అన్నారు. ఈ క్రమంలో చైనా, యూరప్ ఇప్పటికే మందగమనంతో సతమతమవుతుండటంతో పాటు పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మార్కెట్లపై మరింత ఒత్తిడిని పెంచుతున్నాయని మీనా వెల్లడించారు. స్టాక్ మార్కెట్లు పడిపోవడంతో, దేశీయ ఇన్వెస్టర్ల సంపద రూ.17 లక్షల కోట్లు హరించుకుపోయిందని ఎకనమిక్ టైమ్స్ రిపోర్టు చేసింది.

# ఎన్టీఆర్ జిల్లాలో విస్తారంగా వర్షాలు

విజయవాడ,ఎన్టీఆర్ జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గత రాత్రి కురిసిన వర్షానికి విజయవాడ నగరంలో లోతట్టు ప్రాంతాలు, రహదారులు జలమయం అయ్యాయి. బెంజ్ సర్కిల్, నిర్మలా కాన్వెంట్, ఆటోనగర్ ప్రాంతాల్లో రహదార్లపైకి నీరు చేరింది. వాహనదారులు, ప్రయాణీకులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. చిట్టి నగర్ సొరంగం మార్గంలో వర్షం కారణంగా కొండ చరియలు విరిగి పడటంతో ప్రజలు వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు వర్షాకాలంలో పలుసార్లు ఇదే పరిస్థితి నెలకొన్న అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారు అంటూ స్థానికులు మండిపడుతున్నారు. రాత్రి నుంచి పడుతున్న అకాల వర్షాలకి కారణంగా భవానిపురం హెచ్బీ కాలనీ నందు ఇళ్లల్లోకి మురికి నీరు వచ్చి చంటి పిల్లలతో ఇబ్బంది పడుతున్న భవానిపురం వాసులు గత ప్రభుత్వం లో కూడా ఇలాంటి సందర్భాలు వచ్చి మాకు పులిహోర పొట్లాలు బిర్యానీ పొట్లాలు ఇచ్చి వెళ్లే వారే కానీ.. మాకు శాశ్విత పరిష్కారం కావాలి ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో పులిహోర పొట్లాలు బిర్యానీ పొట్లాలు కాకుండా మాకు శాశ్వత పరిష్కారం కావాలని భవానిపురం వాసులు కోరుకుంటున్నారు జిల్లా అంతటా దాదాపు వర్షాలు కురుస్తున్నాయి. కంచికచర్ల మండలం చెవిటికల్లు వద్ద లక్ష్మయ్య వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. చెవిటికల్లు బీసీ కాలనీలోకి వరద నీరు చేరింది. తిరువూరు పరిసర ప్రాంతాల్లో కుండపోత

### పలు ప్రాంతాలు జలమయం
### పరవళ్లు తొక్కుతున్న వాగులు, వంకలు

వర్షాలకు వాగులు,వంకలు పరవళ్లు తొక్కుతున్నాయి. తిరువూరు నియోజకవర్గంలోని కట్లేరు, ఎదుళ్ల, విప్ల, పడమటి, గుర్రపు, కొండ వాగులు పోటెత్తి ప్రవహిస్తున్నాయి. గంపలగూడెం మండలం వినగడప వద్ద రహదారిపై నుంచి కట్లేరు వరద ప్రవాహం పెరిగింది. ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. తిరువూరు పట్టణంలో ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. బైపాస్ రోడ్డు జంక్షన్ నుంచి ఫ్యాక్టరీ సెంటర్ వరకు ప్రధాన రహదారి కాలువను తలపిస్తోంది. రెండు అడుగుల ఎత్తులో ప్రవహిస్తున్న వరద నీటిలో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోకి భారీగా వర్షపు నీరు చేరింది. తిరువూరు మండలం వామకుంట్ల గ్రామంలో భారీ వర్షానికి వరదనీరు ఇళ్లల్లోకి చేరింది. పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రాముల కూచివాగు పొంగి ప్రవహిస్తుంది దీంతో సమీపంలో పంట పొలాలు నేత మునిగాయి లింగగూడెం గ్రామానికి గండి వాగు పొంగి ప్రహించడంతో రెండు రోజుల నుంచి రాకపోకలు నిలిచిపోయాయి

# జగనన్న తోనే చేనేతల అభివృద్ధి సాధ్యం

### చేనేతపురిలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన వైయస్ఆర్ సిపి

ఎమ్మిగనూరు,జాతీయ చేనేతల దినోత్సవం సందర్భంగా వైయస్ఆర్సిపి కార్యాలయంలో పద్మశ్రీ మాచని సోమప్ప చిత్రపటానికి పూలమాల సమర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు.శ్రీమతి బుట్టా రేణుక జాతీయ చేనేతల దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో చేనేత ప్రాంతాలు ఉన్న ఎమ్మిగనూరునకు ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత మా తాత గారు అయిన పద్మశ్రీ మాచని సోమప్ప గారికి చెందుతుందని మరియు రాష్ట్రం లోనే పేరుగాంచిన ధర్మవరానికి దీటుగా ఎమ్మిగనూరును అభివృద్ధి చేసి చేనేతపురిగా పేరు తీసుకోచ్చారు అని ఎమ్మిగనూరు కేంద్రంగా అనేక పరిశ్రమలు ఏర్పాటుచేసి వేల మందికి ఉపాధి కల్పించారు అందుకే ఎమ్మిగనూరు పట్టణంలో నాలుగు రోడ్ల కూడలిలో పద్మశ్రీ మాచని సోమప్ప గారి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఇప్పటికి ఎమ్మిగనూరు ప్రజలు ఆయనను స్మరించుకుంటున్నారు అని రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా బీసీలకు పెద్దపీట వేసింది మన ప్రియతమ నేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై యస్ జగన్మోహన్ రెడ్డి గారు అందులో భాగంగానే చేనెతపురిగా పేరుగాంచిన ఎమ్మిగనూరు నియోజకవర్గనికి 2024 సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు అవకాశం కల్పించారని అందుకే ఈ ఎమ్మిగనూరు నియోజకవర్గనకు నేను పెద్దల సలహాల సూచనలతో నా వంతుగా అభివృద్ధికి తొడ్పాడుతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుల బుట్టా ప్రతుల్, మాజీ వీర శైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ వై రుద్ర గౌడ్, ఎమ్మిగనూరు మండల కన్వీనర్ బి ఆర్ బసిరెడ్డి, మాజీ శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ మాచాని వెంకటేష్,

మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు,వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్,మాజీ ఎమ్మిగనూరు వివర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ బండా నాగరాజు,మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్లు బి.ఎన్. నాగరాజు, యు.కే రాజశేఖర్,కౌన్సిలర్లు నాగేశప్ప, నీలకంఠ, ఎం.కె శివప్రసాద్,అంపమ్మ, శివన్న,విశ్వనాథ రమేష్, వెంకటాపురం బజారి, రుద్రాక్షల బజారి, పాల శ్రీనివాసరెడ్డి, యు కె వీరేంద్ర,కోటకొండ నరసింహులు,మహబూబ్ బేగ్, డిష్ రఫీ,వడ్డే వీరేష్, శ్రీరాములు, చంద్రశేఖర్, గోరవయ్య, కిబ్రియ,ఫయాజ్, గోనెగండ్ల టీచర్ మునెప్ప, చేనేత నాయకులు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# సజ్జల సైడ్ అయిపోయారా.. సైడ్ చేశారా.?



గుంటూరు, ఆగస్టు 7,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక వెలుగు వెలిగిన పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిని జగన్ సైడ్ చేసినట్లే కనపడుతుంది. ఆయన స్క్రీన్ మీద కనపడకుండా జాగ్రత్త పడుతున్నారు. ఆయన వల్ల పార్టీ డ్యామేజీ అయిందని ఆలస్యంగా గుర్తించిన జగన్ నష్ట నివారణ చర్యలు చేపట్టినట్లు తెలిసింది. అధికారంలో ఉన్నప్పుడు అంతా తానే అయి వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి ఇచ్చిన ఫీడ్ బ్యాక్ వల్లనే తాను రాంగ్ ట్రాక్ లో పడినట్లు జగన్ గుర్తించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నేతలతో మాట్లాడటం దగ్గర నుంచి నియోజకవర్గాల నుంచి నివేదికలు తెప్పించి జగన్ కు చేరవేయడంలో నాడు సజ్జలదే కీలక పాత్ర.సజ్జల రామకృష్ణారెడ్డిని సకల శాఖ మంత్రిగా కూడా నాడు విపక్షాలు విమర్శించేవి. మంత్రులుగా ఉన్నా అన్ని శాఖలపై ఆధిపత్యం ఆయనదే ఉండేది. ఒకరకంగా జగన్ కు తలలో నాలుకగా వ్యవహరిస్తూ ఎమ్మెల్యేలను, మంత్రులను కూడా పెద్దగా పట్టించుకునే వారు కాదంటారు. నియోజకవర్గాల్లో నేతల మధ్య నెలకొన్న విభేదాలను కూడా జగన్ దృష్టికి వెళ్లకుండా తానే సర్ది చెబుతూ అంతా తన చేతుల మీదుగానే పాలన జరగాలన్న భావనలో సజ్జల రామకృష్ణారెడ్డి ఉండేవారంటారు. ముఖ్యమంత్రి జగన్ ను కలిసే కన్నా సజ్జలను కలిస్తే పని అయిపోతుందని నాడు ఐదేళ్లు భావించిన నేతలు చాలా మంది ఉన్నారంటే అది నిజం. నామినేటెడ్ పోస్టుల భర్తీ దగ్గర నుంచి మంత్రి పదవుల ఎంపిక వరకూ అంతా సజ్జల చెప్పినట్లే నడిచేదంటారు. ప్రధానంగా హోంమంత్రి ఉన్నప్పటికీ నాడు సజ్జల చెబితేనే డీజీపీ కాని, ఉన్నతాధికారులు కానీ స్పందిచేవారంటారు. లేదంటే లేదు. ఇక జగన్ వద్దకు వెళ్లి వచ్చి మీడియాతో విషయాలను పంచుకునేది కూడా సజ్జలే. చివరకు ఎన్నికల వేళ అభ్యర్థుల ఎంపికలో కూడా ఆయన కీలక భూమిక పోషించారంటారు. మరోవైపు ఆయన కుమారుడు సోషల్ మీడియా వింగ్ కు చీఫ్ గా ఉండటంతో నివేదికలు కూడా ఆయన అనుకున్నట్లుగానే వచ్చేవని చెబుతారు. అలా ఐదేళ్ల పాటు సజ్జల రామకృష్ణారెడ్డి ఒక ఆటాడుకున్నారు. టీడీపీ ప్రభుత్వం కూడా... అలాంటిది పార్టీ దారుణంగా ఓటమి పాలయిన తర్వాత కొందరు వైసీపీ నేతలు నేరుగా సజ్జల రామకృష్ణారెడ్డిపై విమర్శలు చేయడం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం కూడా సజ్జల పై నజర్ వేసి ఉంది. అనేక కేసులు తమపై నమోదు కావడానికి ప్రధాన కారణం ఆయనేనని టీడీపీ నేతలు ఇప్పటికీ భావిస్తున్నారు. వీటన్నింటి నేపథ్యంలో వైసీపీ అధినేత జగన్ సజ్జల రామకృష్ణారెడ్డిని దూరం పెట్టినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీకి నష?టమే కాకుండా ఇప్పుడు కూడా తన వద్దకు సరైన సమాచారం రాదన్న కారణంతో ఆయనను సైడ్ చేశారన్న టాక్ వినిపిస్తుంది. మరోవైపు టీడీపీ ప్రభుత్వం మాత్రం సజ్జల రామకృష్ణారెడ్డిని టార్గెట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. రెడ్ బుక్ లో తొలి పేరు ఆయనదే ఉందన్న ప్రచారం మాత్రం జోరుగా అమరావతిలో సాగుతుండటం విశేషం.

# కోర్టుల్లో పిటిషన్ల వెనుక జగన్ వ్యూహం ఏమిటి ?



విజయవాడ, ఆగస్టు 7 వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇటీవలి కాలంలో రెండు అంశాల్లో కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు. అందులో ఒకటి తనకు ప్రతిపక్ష హోదా ఇచ్చేలా స్పీకర్‌ను ఆదేశించాలని .. మరొకటి తనకు సీఎం స్థాయి సెక్యూరిటీ కల్పిచాలని ఆదేశించాలని కోరుతూదాఖలు చేసింది. ఈ రెండు పిటిషన్లు కాస్త అతిశయంగా ఉన్నాయని కనీస రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారికి అర్థమవుతుంది. ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని కోర్టులు ఆదేశించలేవు... అలాగే సీఎంలకు మాత్రమే సీఎం స్థాయి సెక్యూరిటీ ఇస్తారు కానీ ఇతరులకు ఇవ్వరు. ఈ విషయాలపై కనీస అవగాహన జగన్ లీగల్ టీమ్‌కు ఉండదా ..?. అయినా ఎందుకు పిటిషన్లు దాఖలు చేశారు ?చీఫ్ మినిస్టర్ అంటే ప్రభుత్వాధినేత. ఆయనకు ఇచ్చే భద్రతను ప్రతిపక్ష నేత హోదా కూడా లేని తనకు కేటాయించాలని.. తాను సీఎంగా ఉన్నప్పుడు అంటే జూన్ మూడో తేదీన తనకు ఉన్న సెక్యూరిటీని తనకు కల్పించాలని జగన్ కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశారు. రాజకీయ నేతలకు హోదాల ప్రకారం భద్రత కల్పించేందుకు పక్కా నిబంధనల ఉన్నాయి. అలాగే పోలీసు డిపార్టుమెంట్ సెక్యూరిటీ రివ్యూ కమిటీ ఉంటుంది. ఎవరికి భద్రత. .. ఎంత మేర కల్పించాలో డిసైడ్ చేస్తారు. జగన్ మాజీ ముఖ్యమంత్రి కాబట్టి ఆయనకు జడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పిస్తున్నారు. కానీ జగన్ తనకు సీఎం స్థాయి సెక్యూరిటీ కావాలని.. కనీసం 900 మందితో సెక్యూరిటీ కల్పించాలని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ఇది చాలా అతిశయోక్తిగా ఉందని.. కోర్టు ఏ విధంగానూ ఆయనకు సీఎం రేంజ్ సెక్యూరిటీ కల్పించాలని ఆదేశించలేదని టీడీపీకి చెందిన న్యాయవాద వర్గాలు చెబుతున్నాయి. 2019లో చంద్రబాబు ఓడిపోయిన తర్వాత ఆయన సెక్యూరిటీని భారీగా తగ్గించారు. ఫోర్ ప్లస్ ఫోర్‌కు తగ్గించారు. చంద్రబాబుకు కేంద్ర ప్రభుత్వం ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ కల్పించింది. దేశంలో అతి కొద్ది మందికి మాత్రమే ఈ సెక్యూరిటీ ఉంటుంది. ఆయనపై ఓ సారి నక్సల్స్ హత్యాయత్నం చేశారు. ఇంత క్రిటికల్ అయినప్పటికీ చంద్రబాబుకు రాష్ట్ర పరంగా భద్రత తగ్గించారు. ఎన్ఎస్జీ భద్రత ఉన్నప్పటికీ ఆయనపై రాళ్ల దాడులు జరిగాయి. ఆ రాళ్లు వేయడాన్ని అప్పటి డీజీపీ ప్రజాస్వామ్య ప్రక్రియలో నిరసనగా చెప్పి సమర్థించారు కూడా. కుప్పంలో.. అంగళ్లులో.. మార్కాపురంలో.. నందిగామలో చంద్రబాబుపై రాళ్ల దాడులు జరిగాయి. ఆ సమయంలో భద్రతాధికారులు గాయపడ్డారు కూడా. తన సెక్యూరిటీపై చంద్రబాబు పలుమార్లు హైకోర్టుకు వెళ్లారు. భద్రత కల్పిస్తున్నామని ప్రభుత్వం హైకోర్టుకు చెప్పింది. చివరికి భద్రత సరిపోవడం లేదని కేంద్రం ఎన్ఎస్‌జీ సిబ్బందిని రెట్టింపు చేయాల్సి వచ్చింది.

# భవన నిర్మాణ అనుమతులు సరళీకృతం

విజయవాడ,రాష్ట్రంలో లేఅవుట్లు, భవన నిర్మాణాలకు అనుమతులను నిబంధనలను సరళీకృతం చేస్తా మని మున్సిపల్,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు..ఇదే సమయంలో నిబం ధనలను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవ హరిస్తామని స్పష్టం చేసారు. రాష్ట్రం లో పలు బిల్డర్ల అసోసియేషన్ ప్రతి నిధులతో విజయవాడలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో మంత్రి నారాయణ సమావేశం నిర్వహించా రు..ఈ సమావేశానికి సీఆర్డీయే కమి షనర్ కాటంనేని భాస్కర్, అమరావ తి డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారధితో పాటు క్రెడాయ్,నరెడ్కో,బిల్డర్స్ అసోసి యేషన్ ఆఫ్ ఇండియా అసోసియే షన్ ల నుంచి ప్రతినిధులు హాజ రయ్యారు..2014 నుంచి 2019 వరకూ బిల్డర్లకు స్వర్ణయుగంగా ఉందని...కానీ గత ప్రభుత్వం తీరుతో తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేసారు...రాబోయే రోజుల్లో మళ్లీ రియల్ ఎస్టేట్ రంగా నికి ఊపు వచ్చేలా నిర్ణయాలు తీసుకోవాలని అసోసియేషన్ల ప్రతిని ధులు కోరారు..నాలా టాక్స్,వేకెంట్ ట్యాక్స్,ఫైర్ అనుమతులు,ఎయిర్ పోర్ట్,టీడీఆర్ బాండ్ల విషయాల్లో తమకు ఎదురవుతున్న ఇబ్బందుల ను మంత్రి నారాయణ దృష్టికి తీసు కొచ్చారు..ఆన్ లైన్ అనుమతుల జారీలో ఉన్న సమస్యలను కూడా మంత్రి దృష్టికి తీసుకొచ్చారు..సమా వేశం ముగిసిన తర్వాత మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు.టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా నిబంధనల జారీని సరళీకృ తం చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు మంత్రి నారాయణ అనుమతుల విషయంలో ఇతర రాష్ట్రల్లో అమలవుతున్న నిబంధ నలను అధ్యయనం చేసేందుకు టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి అధికారుల బృందాలను పంపిస్తున్నామన్నారు...టౌన్ ప్లానింగ విభాగంపై సీఎం చంద్రబాబు స్పెషల్ డ్రైవ్ చేయాలని తనకు చెప్పారన్నా రు...ఇప్పటికే నెల్లూరు కార్పొరేషన్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నా రు..ఇకపై ప్రతివారం ఒక మున్సిపా ల్టీలో టౌన్ ప్లానింగ్ దరఖాస్తుల పరిష్కారానికి డ్రైవ్ చేస్తామన్నా రు..బిల్డర్లకు రెవెన్యూ పరమైన అంశాల్లో ఇబ్బందులు ఎదురవు తున్నందున టౌన్ ప్లానింగ్ విభాగాన్ని రిజిస్ట్రేషన్ విభాగంతో అనుసం ధానం చేస్తామని చెప్పారు..ఇప్పటికే దీనికి సంబంధించి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో చర్చించినట్లు మంత్రి తెలిపారు.

# వైసీపీ కి రాజీనామా చేస్తున్నా

### పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు..

పిఠాపురం ,25 ఏళ్ళు గా పిఠాపురం ప్రజానీకం తో మమేకం అయి ఉన్నాను. నా కింద క్యాడర్ కోసమే వైసిపి కి రాజీనామా చేస్తున్నానని మీడియా ముఖంగా మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు వెల్లడించారు. పిఠాపురం ప్రజలు నన్ను రెండుసార్లు ఎమ్మెల్యే గా గెలిపించారు వారికి రుణపడి ఉంటాను. నాకు వెన్నుపోటు రాజకీయాలు తెలియవు అని జగన్ తో నాకు ఎటువంటి ఇబ్బంది లేదు అని అన్నారు. నాకు ఎవరితో ఇబ్బంది అనేది మీకు తెలుసు అని అనుచరులు తో చర్చించి భవిష్యత్తు పై నిర్ణయం తీసుకుంటాను అని తెలిపారు.పిఠాపురం లోనే ఉంటాను, అందరికీ అండగా నిలుస్తాను. కూటమి లో అన్ని పార్టీలు నుంచి ఆహ్వానం ఉంది. కూటమి పార్టీలో చేరుతాను, ఏ పార్టీ అనేది క్యాడర్ తో కలిసి నిర్ణయం తీసుకుంటాను. పెత్తనం చేయడానికి వెళ్లడం లేదు. జనసేన కి, పవన్ కి నా వలన ఉపయోగం ఉన్న సూచనలు చేస్తానని అన్నారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సర్పంచులు ఎంపీటీసీలు పట్టణ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటిలో విద్యార్థిని ఆత్మహత్య

కడప,కడప జిల్లా ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో విషాదం చోటు చేసుకుంది. బాత్రూం లో వాటర్ లైన్ పైపుకు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మృతురాలు ప్రకాశం జిల్లా చీరాల కు చెందిన జమీషా ఖురేషి గా గుర్తించారు త్రిబుల్ ఐటీ అధికారులు. పోలీసులు మృతదేహాన్ని వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిన్న సాయంత్రం ఫైనల్ ఇయర్ కు చెందిన ఓ విద్యార్థిని మొబైల్ ఫోన్ క్యాంటీన్ వద్ద మిస్సింగ్ అయినది మొబైల్ ఫోన్ ను మృతురాలు జమీషా ఖురేషి తీసుకున్న విషయాన్ని గుర్తించిన త్రిపుల్ ఐటీ అధికారులు ఆమెను మందలించారు. దీంతో మనస్థాపం చెందిన విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆరోపణలు దీనిపైన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు

# క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలి

విజయవాడ, ఆగస్టు 7 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాలు ఒక్కటేనన్న భావన అందరిలో ఉండాలని, తెలుగు ప్రజల సఖ్యతే మనల్ని ప్రగతిలో ముందుకు నడిపిస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తాను పదేపదే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో నడవాలని చెప్పడానికి కారణం వెల్లడించారు. ఏపీలో అవకాశాలు మెరుగైతే ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు వలసలు ఆగుతాయని, ఫలితంగా తెలంగాణ ప్రజలకు పలు రంగాల్లో ఉపాధి మెరుగవుతుందన్నారు.'హైదరాబాద్ లో పనిచేస్తున్న ఏపీ క్యాబ్ డ్రైవర్లను అడ్డుకోవడం వల్ల 2 వేల కుటుంబాలు రోడ్డున పడుతాయి. హైదరాబాద్ క్యాబ్ డ్రైవర్ సోదరులు సానుకూలంగా స్పందించి, వారికి సహకరించాలి. హైదరాబాద్ లో పనిచేస్తున్న ఏపీ క్యాబ్ లను అడ్డుకుంటున్నారు. దాంతో అక్కడ అక్కడ వారు బతకలేకపోతున్నామని క్యాబ్ డ్రైవర్లు తమ సమస్యను చెప్పేందుకు మంగళవారం

జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చారని' పవన్ కళ్యాణ్ చెప్పారు. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ గడువు అయిపోందని, అక్కడి నుంచి వెళ్లిపోవాలని తెలంగాణ అధికారులు, క్యాబ్ డ్రైవర్లు తమను వేధిస్తున్నారని క్యాబ్ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. వారితో మాట్లాడేందుకు ఆఫీసు బయటకు వచ్చిన పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి చెందిన క్యాబ్ డ్రైవర్ల సమస్యలను స్వయంగా విన్నారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఏపీ రాజధాని పనులు త్వరలోనే మొదలవుతాయి. మళ్లీ ఇక్కడ ఆఫీసులు మొదలు కానున్నాయి. ఇక్కడ మీకు అవకాశాలు పెరుగుతాయి. ఉమ్మడి రాజధాని హైదరాబాద్ గడవుకాలం అయిపోగానే ఆంధ్రప్రదేశ్ క్యాబ్ లు హైదరాబాద్ లో ఉండకూడదని అడ్డుకోవడం సబబు కాదు. దాదాపు 2 వేల కుటుంబాలు దీనిపై ఆధారపడి జీవిస్తున్నాయి. మానవత ధృక్పధంతో తెలంగాణ ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించేలా చూస్తాం. హైదరాబాద్ లోని క్యాబ్ డ్రైవర్ కార్మికులు సైతం ఏపీకి చెందిన తోటి డ్రైవర్ల కోసం స్పందించాలి. రెండు తెలుగు రాష్ట్రాలు పరస్పరం సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు

# కడపలో బయిటకు వస్తున్న రియల్ అక్రమాలు...

కడప, ఆగస్టు 7,: కడప జిల్లాల్లో వైసీపీ నేతల రియల్ అక్రమాలకు సామాన్యులు తీవ్రంగా నష్టపోయారు. అనుమతులు లేకుండా అడ్డగోలుగా లే అవుట్లు వేసి మౌళిక వసతులు కూడా కల్పించడంతో పలువురు ప్లాట్లు కొనుగోలు చేశారు. కోట్లాది రూపాయలు సమర్పించుకున్నారు. అయితే ఇప్పుడు ఆ అక్రమార్కులు ప్రతి లేఅవుట్లో ప్రభుత్వ భూమిని కూడా కలిపేసుకుని వ్యాపారం చేశారని కమిటీ తనిఖీల్లో బయటపడుతోంది. దాంతో విచారణకు వచ్చిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? ఆయా లేఔట్లలో ప్లాట్లు కొన్న అమాయకులకు న్యాయం జరుగుతుందా? అన్న భయాందోళనలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.ఐదేళ్ల జగన్ పాలనలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి జాబితా కంటే బాధితుల లిస్టే పెద్దగా కనిపిస్తుంది. కడప జిల్లాలో కొందరు వైసీపీ నేతలు రియల్టర్ల అవతారమెత్తి నిబంధనలకు వ్యతిరేకంగా లేఅవుట్లు వేసి స్థలాలను మధ్యతరగతి, పేదలకు కట్టబెట్టి కోట్లు దండుకున్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరిపి జిల్లాలో వైసీపీ వారు వేసిన లేఅవుట్లలో అత్యధిక శాతం నిబంధనలు పాటించలేదని తేల్చింది. అని నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్థలాలని తెలియక కొనుగోలు చేసిన సామాన్యులు, మధ్యతరగతి జనం ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు.కడప జిల్లాలో కడప కార్పొరేషన్ సహా అన్ని మున్సిపాలిటీల్లో వైసీపీ పాలకవర్గాలే ఉన్నాయి. కడప అర్బన్ డెవలప్ మెంటు అథారిటీ చైర్మన్‌గా కూడా వైసీపీ నియమించిన వ్యక్తే ఉండేవారు. ఇక కడప మేయర్ సురేశ్ బాబు వైసీపీ జిల్లా అధ్యక్షుడు కూడా కార్పొరేషన్ పరిధిలో ఆయన పాలకవర్గంలోని కొందరు కార్పొరేటర్లు అడ్డగోలుగా అనుమతి లేని లేఅవుట్లు వేశారు. అధికారంలో ఉన్నాం. మళ్లీ గెలవబోయేది మేమే.. మమ్మల్ని అడిగే ధైర్యం ఎవరికుంది అంటూ రూల్స్ బ్రేక్ చేసి లే అవుట్లు వేసి. జనాలకు అంటగట్టారు. వాటిని కోట్లు వెచ్చించి కొనుగోలు చేసిన పలువురు సామాన్యుల పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా తయారైందిగత ఐదేళ్లలో కడప నగరంలో పెద్దపెద్ద వెంచర్లు వెలిశాయి. అనుమతులు లేని వెంచర్లన్నిటినీ అప్పట్లో డిప్యూటీ సీఎం హోదాలో అంజద్ బాషా, మేయరు సురేశ్ బాబులే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. పెద్దోళ్లే ఓపెన్ చేయడంతో అవన్నీ లీగల్‌గానే ఉంటాయని జనాలు కొనేశారు. జిల్లావ్యాప్తంగా సుమారు 300కు పైగా లేఅవుట్లు వున్నాయి. కడప నగరంలోనే 150 ఉన్నాయి. కడపలో అనుమతులు లేని లేఅవుట్లపై విచారణ జరిపించాలంటూ ఎమ్మెల్యే మాధవి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్, శ్రీనివాసరెడ్డి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కమి టీ సభ్యులు విచారణకు వచ్చారు. టౌన్ ప్లానింగ్ ఆడిషనల్ డైరెక్టరు నాగసుందరి ఆధ్వర్యంలో బృందం విచారణ జరుపుతోంది. అక్రమాలు జరిగినట్లు గుర్తిస్తోంది. దాంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందంటున్నారు.కడపలో పిర్యాదు వచ్చిన బుద్ధ టౌన్‌షిప్, భావన టౌన్‌షిప్, రామాంజనేయ పురంలోని వైసీపీ పార్టీ కార్యాలయ సమీపంలో ఉన్న అనుమతులు లేని లేఅవుట్లు, మినిస్టరు కాలనీ, దాని పక్కన ఉన్న పీస్ కాలనీ, చలమారెడ్డిపల్లె లేఅవుట్లను అధికార బృందం పరిశీలించింది. మినిస్టరు కాలనీ, పీస్ కాలనీ, బుద్ధ, భానవ టౌన్ షిప్‌లను నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నట్లు గుర్తించారని అంటున్నారు. బుద్ధ టౌన్‌షిప్‌లో తీసుకున్న అనుమతులకి చేపట్టిన నిర్మాణాలకు తేడా ఉండడం, భావన టౌన్‌షిప్‌లో కూడా భూముల్లో వ్యత్యాసాలు ఉండడం, మినిస్టరు కాలనీ, పీస్ కాలనీల్లో ఆక్రమణలను గుర్తించారంట.సదరు లేఔట్లలో ప్రభుత్వ భూములు, వాగులు వంకలు కూడా ఉన్నాయంట. వైసీపీ నేతల ఆక్రమణలు, అక్రమాలపై ఆశ్చర్యపోతున్న విచారణ బృందాలు సమగ్ర నివేదికలు సిద్ధం చేసి పైకి పంపుతారంటున్నారు. జిల్లాలోని అన్ని లేఅవుట్లను పరిశీలించారు. అయితే కడప నగరంలో అనుమతి లేని లేఅవుట్లు అన్నింటిపై ఇప్పటికే కేసులు నమోదు చేశారట.వైసీపీ నేతల అక్రమాలను కూటమి సర్కారు నిగ్గు తేలుస్తుండటంతో అవి అక్రమ భూములని తెలియక కొనుగోలు చేసిన సామాన్యులు ఇప్పుడు బిక్కచచ్చిపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా వందల వేల మంది అప్పులు చేసి మరీ ఆ అక్రమ వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేశారు. మరి సర్కారు వైసీపీ భూబకాసరులపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో? అమాయకంగా స్థలాలు కొన్న సామాన్యులకు ఎలా న్యాయం చేస్తుందో చూడాలి.

## ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో విషాదం..

**చున్నీతో ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్య..**

కడప,కడప జిల్లా వేంపల్లి ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో విషాదం జరిగింది. బాత్రూంలో వాటర్ లైన్ పైపుకు చున్నీతో ఉరి వేసుకుని ఇంటర్ సెకండియర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. మృతదేహాన్ని వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారుర. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## విశాఖ బాజీ జంక్షన్ లో విద్యార్థుల పరస్పర దాడులు.

విశాఖపట్నంలో విద్యార్థులు రెచ్చి పోయారు. రెండు గ్రూపులుగా విడిపోయిన ఓ కాలేజీ స్టూడెంట్స్ బాజీ జంక్షన్ సమీపంలో పరస్పరం దాడి చేసుకున్నారు.ఒకరిపై ఒకరు పిడిగుద్దులతో విరుచుకుపడ్డారు. దీంతో ఆ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ ఘటనపై పలువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థులు ఒకరిపై ఒకరు రాళ్లు, కర్రలతో దాడి చేసుకోవడంతో చాలా మంది గాయపడ్డారు. ట్రాఫిక్ జామ్ కారణంగా ప్రయాణికులు గంటల తరబడి ట్రాఫిక్ లోనే చిక్కుకుపోయారు.విద్యార్థులు ఒకరిపై ఒకరు రాళ్లు, కర్రలు విసు రుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో గందరగోళం, భయాందోళనలు నెలకొన్నాయి. పరిస్థితిని అదుపు లోకి తెచ్చేందుకు పోలీసులు వెంట నే స్పందించి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఘర్షణ వెనుక కారణాలు ఇంకా తెలియలేదు. పోలీసులు ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నారు. ప్రత్యర్థి వర్గం తమపైనే ముందు దాడి చేశారంటూ విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఏలూరు డీఎస్పీగా శ్రావణ్ కుమార్

ఏలూరు,ఏలూరు నగరంలో నూతన డిఎస్పీగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన శ్రావణ్ కుమార్ విజువల్ పోలీసింగ్ నిర్వహించారు. పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్నవారిబంధువులకు ఫోన్ చేసి వారికి లైసెన్సులు తీసుకున్న తర్వాత మాత్రమే వాహనాలు ఇవ్వాలని సూచించారు. ఆటో డ్రైవర్లకు ఎక్స్ట్రా ఫిటింగ్ లైట్లను అమరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ద్విచక్ర వాహనాలకు నంబర్లు ప్లేట్లు సరైనవి లేకుండా జరుగుతున్న వారితో నెంబర్ ప్లేట్లు తీయించి వారికి జరిమానాలు విధించారు.

# వైసీపీ పార్టీకి భారీ షాక్



**పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు**

**నియోజకవర్గ అభివృద్ధి కోసమేనని ప్రకటన**

కాకినాడ,ఆగస్ట్7: పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు వైసీపీ పార్టీకి భారీ షాక్ ఇచ్చారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వైసీపీలో తగిన ప్రాధాన్యత సరైన గుర్తింపు లేకపోవడం వల్లే పార్టీని వీడుతున్నట్లు దొరబాబు తెలిపారు. రాజకీయ స్వలాభం కోసం కాదని, పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. ఎలాంటి పదవులు ఆశించడం లేదని, ప్రజలకు మంచి జరగాలన్నదే తన కోరిక అని స్పష్టం చేశారు. గత కొద్ది రోజులుగా ఆయన పార్టీ వీడుతున్నట్లు వార్తలు వచ్చాయి. కొంత మంది వాటిని కొట్టిపారేయగా మరికొంతమంది నిజమే అంటూ నియోజకవర్గంలో చర్చించుకున్నారు. అయితే తాజాగా పెండెం దొరబాబు ప్రకటనతో ఉత్కంఠకు తెరదించినట్లయ్యింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలోని ఏదో ఒక పార్టీలో తాను చేరుతానని మాజీ ఎమ్మెల్యే దొరబాబు స్పష్టం చేశారు. అన్నీ పార్టీల నుంచి ఆహ్వానాలు ఉన్నాయని, అనుచరులతో చర్చించిన తర్వాతే భవిష్యత్తు నిర్ణయం ప్రకటిస్తానని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజలతో 25ఏళ్లుగా మమేకమై ఉన్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. తన వెంట ఇప్పటివరకూ నడిచిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తనకు వెన్నుపోటు రాజకీయాలు తెలియవని చెప్పారు. పిఠాపురంలోనే ఉండి ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో తనకు ఎలాంటి ఇబ్బందులు లేవని వెల్లడించారు. ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి తర్వాత ముఖ్య నేతలు ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు పార్టీని వీడగా ఇప్పుడు ఆ లిస్టులో పెండెం దొరబాబు చేరారు. 2024ఎన్నికల్లో తనకు కాదని పిఠాపురం నియోజకవర్గం సీటు వంగా గీతకు ఇవ్వడంపై ఆయన అసంతృప్తిగా ఉన్నారు. వంగా గీతపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ 70వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే పార్టీలో తనకు సరైన గుర్తింపు లేకపోవడంతోనే వైసీపీకి రాజీనామా చేసినట్లు దొరబాబు వెల్లడించారు. మరో వైసీపీ ముఖ్య నేత మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీలో ఆయన చేరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. 2014లో టీడీపీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన శిద్దా రాఘవరావు మంత్రి పదవి కూడా దక్కించుకున్నారు. తర్వాత 2019లో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం వైసీపీలో చేరి 2024ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటు ఆశించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆయనకు మొ?ండి చేయి చూపించడంతో ఇటీవల రాజీనామా చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరి, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య సైతం ఇటీవల వైసీపీకి గుడ్ బై చెప్పారు. 2019లో ఎమ్మెల్యేగా గెలిచిన మద్దాలి గిరి వైసీపీకి మద్దతు తెలిపారు. 2014 ఎన్నికల్లో జగన్ ఆయనకు ఎమ్మెల్యే సీటు కేటాయించలేదు. మనస్తాపం చెంది పార్టీని వీడారు. పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య సైతం ఈ మధ్యనే ఫ్యాన్ పార్టీకి రాజీనామా చేశారు. రోశయ్య ఇటీవల గుంటూరు లోక్‌సభ స్థానానికి పోటీ చేసి ఓడిపోయారు. కూటమి భారీ సీట్లు గెలుచుకోవడంతో ఆయన కూడా కూటమి వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది.

# తమిళ రాజకీయాల్లోకి రోజా...



తిరుపతి, ఆగస్టు 7, ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు తెచ్చుకున్న మాజీ మంత్రి రోజా? తమిళ రాజకీయాల్లోకి ప్రవేశిస్తారని ఊహాగానాలు ఊపందుకున్నాయి. వైసీపీలో కీలకంగా పని చేసిన రోజా? చిత్తూరు జిల్లా నగరి నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఓ సారి మంత్రిగా పనిచేశారు. ఇక తన వాగ్ధాటితో సంచలన విమర్శలు చేస్తూ రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వానికి ప్రధాన టార్గెట్‌గా మారిన రోజా? స్వపక్షంలోనూ తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో మళ్లీ నగరి నుంచి రాజకీయాలు చేయడం అంత ఈజీ కాదన్న ఆలోచనతో ఆమె తన భర్త సెల్వమణి సొంత రాష్ట్రమైన తమిళనాడు పాలిటిక్స్‌పై ఆసక్తి చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.నగరి నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రోజా? మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలన్న ఆశ పడ్డారు. కానీ, కూటమి హవాలో ఘోర పరాజయాన్ని చవిచూశారు. ఊహకందని విధంగా తన పరాజయంతో నిరూత్సాహానికి గురైన రోజా? రెండు నెలలుగా నియోజకవర్గంలో కనిపించడం లేదు. ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత ఎక్కువగా తమిళనాడులోని గుళ్ళు గోపురాలు తిరుగుతున్న రోజా? ఎక్కువ సమయం చెన్నైలోనే గడుపుతున్నట్లు చెబుతున్నారు. ఈ సమయంలోనే ఆమెకు తమిళనాడు రాజకీయాలపై ఆసక్తి పెరిగినట్లు ప్రచారం జరుగుతోంది.సినీ నటిగా రోజాకు తమిళనాడులో మంచి క్రేజ్ ఉంది. ఆ రాష్ట్రంలో రాజకీయాలు, సినీ రంగాన్ని వేరు చేసి చూడలేని పరిస్థితి ఉంటుంది. దీంతో తన సినీ గ్లామర్‌తో తమిళనాడులో రాణిస్తానని ఊహిస్తున్నారట రోజా. తన భర్త సెల్వమణి తమిళనాడుకే చెందిన వారు కావడం, తనకు తమిళ్ బాగా వచ్చి ఉండటంతో అరవ రాజకీయాల్లో ప్రవేశిస్తే ఎలా ఉంటుందనే విషయమై సన్నిహితులతో చర్చిస్తున్నట్లు చెబుతున్నారు.పుట్టింట రాజకీయాలు చూసిన రోజా? ఇప్పుడు మెట్టినిల్లులో రాజకీయ భవితవ్యం తేల్చుకోడానికి సిద్ధమవుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఏ పార్టీలో చేరాలనే విషయమై ఆమె ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదంటున్నారు. ప్రస్తుతం తమిళనాడులో డీఎంకే అధికారంలో ఉంది. మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణం తర్వాత ప్రతిపక్ష ఏఐడీఎంకే అంతర్గతంగా తీవ్ర సంక్షోభంలో ఉంది. ఇక స్టార్ హీరో విజయ్ కొత్తగా పార్టీ పెట్టబోతున్నాడు. ఈ నేపథ్యంలో ఆమె ఈ మూడు పార్టీల్లో ఏ పార్టీలో చేరితే బాగుంటుంది? వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాదరణ ఎవరికి ఉంటుంది? అనే విషయాలపై రోజా ఆరా తీస్తున్నట్లు చెబుతున్నారు.ఇదే సమయంలో హీరో విజయ్ ప్రారంభించిన తమిళ వెట్రి కజగంలో రోజా చేరతారనే ప్రచారం ఇంకోవైపు జరుగుతోంది. 2026లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ పార్టీ పోటీ చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉండటం? కొత్త పార్టీకి నాయకత్వం అవసరమనే ఆలోచన కూడా తమిళ వెట్రి కజగం పార్టీపై రోజా ఆసక్తికి కారణమంటున్నారు. దీంతో హీరో విజయ్ పార్టీలో రోజా చేరే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు. విజయ్ పార్టీలో క్రియాశీలక పదవి తీసుకొని, ఏదైనా ఒక నియోజకవర్గం నుంచి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో రోజా పోటీ చేస్తారని అంటున్నారు.రోజా తమిళ రాజకీయాల వైపు మళ్లడానికి నగరి నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు ప్రధాన కారణంగా చెబుతున్నారు.

# సీఎం చంద్రబాబు వ్యూహాత్మకంగా అడుగులు

విశాఖపట్టణం, ఆగస్టు 7 ఉమ్మడి విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలపై ఏపీ సీఎం చంద్రబాబు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఉత్తరాంధ్రలో బలమైన నాయకుడైన బొత్స సత్యనారాయణ వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగడంతో.. ఆయనను ఓడించాలనే పట్టుదలతో కూటమి పావులు కదుపుతోంది. ఉమ్మడి విశాఖలో వైసీపీకి మొత్తం 586 ఓట్లు ఉన్నాయి. దీంతో ఆ పార్టీ నేతలు గెలుపు ధీమాతో ఉన్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వైసీపీ నేతలతో బొత్స రహస్యంగా భేటీ అయినట్లు సమాచారం.స్థానిక సంస్థల్లో టీడీపీకి మాత్రం 237 ఓట్లే ఉన్నాయి. మరో 200 ఓట్లను రాబట్టేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు కూటమి నేతలు. ఈ మేరకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఇంట్లో స్పీకర్ అయ్యన్న పాత్రుడు, జనసేన, బీజేపీ నేతలు సమావేశమయ్యారు. అరకు, పాడేరు నియోజకవర్గాల నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీల చేరికలే టార్గెట్ గా మంతనాలు జరిపినట్లు తెలుస్తోంది.టీడీపీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా గండి బాబ్జి, పీల గోవిందు, కోరాడ రాజబాబు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరితో పాటు మరో ఆరుగురి పేర్లను పల్లా శ్రీనివాస్.. సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలని టీడీపీ నిర్ణయించింది. ఈ మేరకు అభ్యర్థి ఎంపికపై నేతలు కసరత్తు ప్రారంభించారు. అనకాపల్లిలో సీఎం రమేశ్ ఇంట్లో గ్రామీణ ప్రాంత నేతలంతా సమావేశం అయ్యారు. విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు గండి బాబ్జీ, అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ టీడీపీ అభ్యర్థి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలోకి దిగేందుకు సిద్ధం అయ్యారు. మాడుగుల నుంచి టీడీపీ ఇంచార్జి విజయ్ కమార్ తనకు అవకాశం ఇవ్వాలని కోరినా.. గండి బాబ్జీ, పీలా గోవింద్ ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. అనకాపల్లి స్థానంలో జనసేన నేత కొణతాల రామకృష్ణ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో తన సీటును త్యాగం చేశారు పీలా గోవింద్. అలాగే జనసేన నుంచి వంశీ కృష్ణ దక్షిణ నియోజకవర్గం నుంచి పోటీ చేయడంతో గండి బాబ్జీ సైతం తన సీటును త్యాగం చేశారు. వీరిద్దరి వైపే అధిష్టానం మొగ్గు చూపే అవకాశం కనిపిస్తోంది. గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఇంట్లో ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, విశాఖ, అనకాపల్లి, అరకు పార్లమెంట్ కు సంబంధించిన నేతలు సైతం ఈ భేటీకి హాజరయ్యారు. జెడ్పీటీసీలు, ఎంపీటీసీలను పార్టీలోకి ఆహ్వానించి ఈ ఎమ్మెల్సీ స్థానాన్ని ఏ విధంగానైనా దక్కించుకోవాలని టీడీపీ పట్టుదలగా ఉంది. కానీ ఆర్థికంగా బలమైన నేత.. అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీల గోవిందుని అభ్యర్థిగా ప్రకటించేందుకు అధిష్ఠానం మొగ్గు చూపుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. తమవాళ్లను కాపుడుకునే పనిలో వైసీపీ నేతలు బిజీ అయ్యారు. అదే సమయంలో సాధ్యమైనంత ఎక్కువ మందిని చేర్చుకునేందుకు కూటమి తీవ్ర ప్రయత్నాలు చేస్తోందీ. స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగ్గా.. ఒక్కసారి కూడా ఒక్క స్థానంలో కూడా టీడీపీ కార్పొరేటర్లు గెలవలేదు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో విజయం సాధిస్తే స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో సునాయాసంగా గెలవొచ్చని చూస్తున్నాయి ఇరు పార్టీలు. జీవీఎంసీ వైసీపీ కార్పొరేటర్లతో వైవీ సుబ్బారెడ్డి భేటీ అయ్యారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, స్టాండింగ్ కమిటీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా నేతలతో వైసీపీ అధినేత జగన్ భేటీ కాబోతున్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేయబోతున్నారు జగన్.జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలను అటు కూటమి సర్కార్, ఇటు వైసీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. రేపు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 10 స్థానాలకు ఈ ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో కనీసం 5 స్థానాలైనా కైవసం చూసుకోవాలని వైసీపీ చూస్తుంటే.. 10కి 10 స్థానాలను కైవసం చేసుకోవాలని కూటమి సర్కార్ పట్టుదలగా ఉంది.

## చేనేత అభివృద్ధికి ఇతోధిక కృషి

**లోకేశ్ చర్యలతో మంచి రోజులు**

**టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ**



విజయవాడ,ఆగస్ట్7: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు జరుగుతున్నాయి. రాజకీయ ప్రముఖులంతా చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మంగళగిరిలో జరిగిన చేనేత దినోత్సవంలో టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చేనేతలకు మంత్రి నారా లోకేష్ తన సొంత నిధులతో 27 రకాల సంక్షేమ పథకాలను అందించారన్నారు. వారి జీవితాల్లో నూతన వెలుగు రేఖలు తీసుకొచ్చారన్నారు. నూతన సాంకేతిక నైపుణ్యాలను పరిచయం చేసి వారి ఆదాయం పెంపునకు కృషి చేశారని అనురాధ తెలిపారు.అధునాతన రాట్నాలు, మగ్గాలు ఉచితంగా అందించారని పంచుమర్తి అనురాధ తెలిపారు. చేనేత వస్త్రాలకు అంతర్జాతీయ బ్రాండింగ్ తెచ్చారన్నారు. అందుకే లోకేష్ ను 91,413 భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించారన్నారు. చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు నారా లోకేష్ కృషి చేస్తున్నారని పంచుమర్తి అనురాధ తెలిపారు. వర్షం కారణంగా సీఎం చంద్రబాబు చీరాల పర్యటన రద్దు అయ్యింది. నేడు చీరాలలో జరిగే చేనేత దినోత్సవంలో ఆయన పాల్గొనాల్సి ఉంది. కానీ వర్షం కారణంగా ఇది రద్దయ్యింది. చంద్రబాబు విజయవాడలో జరిగే చేనేత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని పెడనలో చేనేత తయారీ మగ్గాలను జిల్లా కలెక్టర్ బాలాజీ , పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పరిశీలించారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని ఆగస్టు 7న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు. భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేతరంగానికి ఒకరోజు ఉండాలన్న ఉద్దేశంతో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఏర్పాటుచేయడం జరిగింది.

## రూపాయి...రూపాయి పోగేసి... సినిమా తీసింది

ఒంగోలు, ఆగస్టు 7,సినిమా అనగానే ప్రస్తుతం అందరికీ హీరో హీరోయిన్లు,.. పెద్దపెద్ద నటులు గుర్తొస్తారు. ఒకప్పుడు నటీనటుల ఆధారంగానే సినిమాలు హిట్ అయ్యేవి. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. కథ ఆధారంగా సినిమాలు చూస్తున్నారు. సినిమా తీసే దర్శకుడు, ప్రొడ్యూసర్‌ను చూసి థియేటర్స్‌కు వెళ్తున్నారు. ఇక నేటి తరంలో డైరెక్టర్లు అంటే కాగ్ అశ్విన్, రాజమౌళి, శంకర్ తదితరులు గుర్తొస్తారు. ఇన నిర్మాత అనగానే దిల్ రాజు, అల్లు అరవింద్, అశ్వినీదత్ లాంటివారు గుర్తొస్తారు. ఏటా వందల సినిమాలు విడుదలవుతాయి. కానీ, కొన్నే థియేటర్లకు వస్తాయి. అందులో కొన్నే హిట్ అవుతాయి. ఇక చిన్న సినిమాలకూ నిర్మాతలు ఉంటారు. కానీ వారిని ఎవరూ గుర్తించరు. సినిమాపై పిచ్చితో చాలా మంది ఇండస్ట్రీకి వస్తే.. కొందరు వ్యాపార ధోరణితో సినిమాలు తీస్తారు. తాజాగా ఓ మహిళ సినిమాపై పిచ్చితో 20 ఏళ్లు రూపాయి రూపాయి పోగేసి సినిమా తీసింది. త్వరలో ఆ సినిమా విడుదల కాబోతోంది. మరి ఆ మహిళ ఎవరు ఆమెకు సినిమాపై పిచ్చి ఎందుకు, సినిమా తీయడానికి ఆమె పడిన కష్టాలు ఏంటో తెలుసుకుందాం.ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా కనిగిరి సమీపంలోని ప్రధాని కట్టకు చెందిన వెంకట నర్సమ్మకు సినిమాలు అంటే పిచ్చి. ఆమె చిన్నప్పటి నుంచే ఇంట్లో రెండ రూపాయలు అడుక్కుని స్నేహితులతో కలిసి సినిమాకు వెళ్లేది. వీరబ్రహ్మేంద్రస్వామి సినిమా చూస్తున్న సమయంలో ఆమెకు సినిమాపై మరింత ఇష్టం పెరిగింది. 14 ఏళ్ల వయసులో ఆమెకు పెళ్లయింది. పెళ్లి తర్వాత కూడా వెకటనర్సమ్మ సినిమాలపై ఆసక్తి తగ్గలేదు. భరత్తో కలిసి సినిమాలకు వెళ్లేది. ఈ క్రమంలో ఆమెకు సినిమా తీయాలన్న ఆసక్తి పెరిగింది. అయితే దీనికి బాగా డబ్బులు కావాలని తెలుసుకుంది. వెంకటనర్సమ్మ భర్త రైతు, ఆయన సంపాదన సినిమా తీయడానికి చాలదని గుర్తించిన ఆమె కూలీ పనులు చేయడం మొదలు పెట్టింది. ఇలా 20 ఏళ్లుగా భర్తతోపాటు తానూ పనిచేస్తూ వస్తోంది. సంపాదనలో కొంత మొత్తం సినిమా తీయడానికి దాచిపెడుతూ వచ్చింది. ఈ క్రమంలో పిల్లలు పెరిగి పెద్దయ్యారు. ఓ రోజు తన సినిమా తీయాలన్న కోరికను భర్త, పిల్లలకు చెప్పింది. దీంతో వారు సినిమాకు బాగా డబ్బులు కావాలని చెప్పారు. దీంతో ఆమె 20 ఏళ్లుగా దాచిన డబ్బులు తెచ్చి చూపింది. అందులో 29 లక్షల రూపాయలు ఉన్నాయి. అయినా వెంకటనర్సమ్మ సినిమా పిచ్చి తగ్గించాలని వారు.. అవి సరిపోవని చెప్పారు.సినిమాకు ఇంకా డబ్బులు కావాలని చెప్పడంతో వెంకటనర్సమ్మ తన కోరిక తీర్చుకోవడానికి మరింత సంపాదనపై దృష్టి పెట్టింది. కూలీ పనులతోపాటు చెరుకు రసం అమ్మింది. టిఫిన్ బండి పెట్టింది. కోవిడ్ సమయంలో రాగి జావా సెంటర్ ప్రారంభించింది. ఎన్ని పనులు చేసినా ఆమె లక్ష్యం మాత్రం సినిమా తీయడమే. అందుకే ఆమె మరిన్ని డబ్బులు సంపాదించడం కోసం ఈ పనులన్నీ చేసింది. ఈ క్రమంలో తన సినిమా తీయాలన్న కోరిక మరింత బలపడడంతో మరోమారు తన పెద్దకొడుక్కు చెప్పింది. దీంతో ఆయన సినిమా పిచ్చి తగ్గదా అని ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు.

## భారీ వర్షానికి రోడ్లు జలమయం

కడప,కడప నగరంలో మంగళవారం నుంచి కురుస్తున్న వర్షానికి రోడ్లు మొత్తం జలమయం అయ్యాయి. దాంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్ లో వర్షం నీరు నిలబడిపోవడంతో ప్రయాణికులు బస్సులు ఎక్కడడానికి ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిసారి వర్షం పడితే ఇదే పరిస్థితి ఎదురవుతుందని వాహనదారులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా సమస్య ఎప్పుడు తీరుతుందని ప్రశ్నిస్తున్నారు.

## ఉయ్యాలవాడ తహశీల్దార్ గా శ్రీని వాసులు భాద్యతలు స్వీకరణ.



ఉయ్యాలవాడ,ఆగష్టు:07, శ్రీ ప్రస్థానం న్యూస్:- ఉయ్యాలవాడ మండల తహశీల్దార్ గా శ్రీనివాసులు సోమవారం పదవీ భాధ్యతలు చేపట్టారు. తహశీల్దార్ శ్రీనివాసులు కడప జిల్లా లో ఎన్నికల అధికారిగా విధులు నిర్వహిస్తూ బదిలీ పై ఇక్కడకు వచ్చారు. నూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టినా శ్రీనివాసులు,ను ఆర్.ఐ. తులసి కృష్ణ, రెవిన్యూ సిబ్బంది తో కలసి స్వాగతం పలికారు. అనంతరం పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది,పాల్గొన్నారు..

## ముర్రుపాలే బిడ్డకు మహాబలం.

బిడ్డల తల్లులతో మాట్లాడుతున్న అంగన్వాడి సిబ్బంది ప్రధానోపాధ్యాయురాలు.



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-ముర్రుపాలే బిడ్డకు మహాబలమని అంగన్వాడి సిబ్బంది బీబి, ప్రధానోపాధ్యాయురాలు వెంకట శివమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిలకలూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బిడ్డల తల్లులతో నిర్వహించిన సమావేశంలో అంగన్వాడి కార్యకర్త బీబి, ప్రధానోపాధ్యాయురాలు వెంకట శివమ్మ మాట్లాడుతూ బిడ్డలకు తల్లి ఇచ్చే మర్రుపాలె మహాబలంగా బిడ్డలకు శక్తినిచ్చి ఎటువంటి రోగాలు రాకుండా రోగ నిరోధక శక్తిలా పనిచేస్తాయి అన్నారు. బిడ్డల తల్లులు ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని, ఎప్పటికప్పుడు వారి చేతులను పరిశుభ్రంగా ఉంచుకొనుట వలన బిడ్డలకు ఎటువంటి రోగాలు రాకుండా జాగ్రత్తగా చూసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో బిడ్డల తల్లులు, అంగన్వాడి సిబ్బంది,పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## నూతన తహాశిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన మల్లికార్జునరావు.

రెవెన్యూ సిబ్బందితో మాట్లాడుతున్న తహాశిల్దార్.

నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-రుద్రవరం మండల నూతన తహాశిల్దారుగా మల్లికార్జున రావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. రెవెన్యూ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహాశిల్దార్ మల్లికార్జున రావు మాట్లాడుతూ గతంలో ఇక్కడనే ఆర్ ఐ గా, డిప్యూటీ తహాశిల్దారుగా విధులు నిర్వహించానని కనుక ఈ మండలం పైన తనకు పూర్తి అవగాహన ఉందని తెలుపుతూ మండల పరిధిలో ఏ గ్రామంలో అయినా ఏవైనా రెవెన్యూ సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే వీఆర్వోలు వారి వారి రెవెన్యూ గ్రామాలలో ఎటువంటి అవతవకలు లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహాశిల్దార్ రవీంద్రప్రసాద్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



# సమావేశాలకు తప్పని సరిగా హాజరు కావాలి : ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి





శ్రీ ప్రస్థానం-గడివేముల :- ఆగస్టు 8:-మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. బుద వారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నాగ మద్దమ్మ అధ్యక్షతన మండల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలోని సమస్యలు పరిష్కారం కావాలంటే క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులు సమావేశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ను సూచించారు.వివిధ సమస్యలను సర్పంచ్‌లు సమావేశం దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన గౌరు చరిత రెడ్డి ని మండల పరిషత్ అధికారులు, ప్రజాప్రతి నిధులు సత్కరించి అభినందించారు. ప్రభుత్వం చేపట్టిన గోకులం పథకం గురించి మండల ఉపాధ్యక్షులు కాలు నాయక్ అడగగా పాడి రైతులు లేదా పాడి పరిశ్రమతో సంబంధం ఉన్న వ్యక్తులు ఈ పథకానికి అర్హులని ఈ పథకం రైతులకు సహాయం చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని మండల పశుసంవర్ధక శాఖ డాక్టర్ సాయి హరిణి సమాధానం ఇచ్చారు. ఈ సమావేశం లో సర్పంచులు, ఎంపీటీసీ, అధికారులు పాల్గొన్నారు.

# గత వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసిందేమి లేదు : ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

: అభివృద్ధి చేయాలనే వైసీపీ కౌన్సిలర్లు 12 మంది టీడీపీ లోకి

: టీడీపీ పాలనలో మహిళలకు పెద్దపీట

: నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి.





కందనవోలు :=మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, మాండ్ర ఉమాదేవిల, ఆధ్వర్యంలో నందికొట్కూరు మున్సిపల్ కౌన్సిలర్ లు 12 మందికి ఎమ్మెల్యే గిత్త జయసూర్య పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ గడిచిన 2019 నుండి 2024 మధ్యలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరు గొప్ప ఊరుదిబ్బ అన్నట్లుగా గడిచింది. గత ఐదేళ్ళలో నందికొట్కూరు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరుగుతుందని ఆశించినప్పటికి కౌన్సిలర్లు అందరూ అసంతృప్తికి గురయ్యారు. మున్సిపల్ కౌన్సిలర్ లుగా గెలిచిన గత మూడేళు ళ్ళగా ఏమి అభివృద్ధి చేయలేక పోయామని బాధపడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని కౌన్సిలర్ లు 1వ వార్డు కౌన్సిలర్ కాటెపోగు చిన్నారాజు, బోయ జయమ్మ, షేక్ రేష్మ, దేశెట్టి సుమలత, కరిస్మా, విజయమ్మ, శాంత కుమారి, అశోక్, కృష్ణవేణి, ఉండవెల్లి ధర్మారెడ్డి, గుర్రాల లక్ష్మిదేవి, మందడి వాణి, లు టీడీపీ పార్టీలోకి చేరారు.. వీరితో పాటు వైసీపీ కి చెందిన వార్డుల ఇంచార్జ్ లు మందడి రవీంద్ర రెడ్డి, రజనీ కుమార్ రెడ్డి, బోయ శేఖర్, షేక్ అబ్దుల్లా, దేశెట్టి శ్రీనివాసులు, శాలు బాషా, పాలమర్రి రమేష్, బ్రహ్మయ్య ఆచారిలు పార్టీలోకి చేరుతున్నారన్నారు. మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ పాలనతో ప్రజలు విసిగిపోయి తగిన బుద్ధిచెప్పారన్నారు. ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు సమర్థుడని ఆయన పాలనతో అభివృద్ధి సాధ్యమన్నారు. చంద్రబాబు మహిళలకు పెద్దపీట వేశారన్నారు. 18 ఏళ్ళు నిండిన మహిళలకు రూ.1500 త్వరలోనే ఇచ్చేందుకు శ్రీకారం చుడుతున్నారని, అంతే కాకుండా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలు శ్రీకారం చుట్టారన్నారు. నందికొట్కూరు నియోజకవర్గ అభివృద్ధి కి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి చేస్తామన్నారు.నేడు మున్సిపల్ కౌన్సిలర్ లు అందరూ టీడీపీ లో చేరడం ఆనందంగా ఉందని అన్నారు. వైసిపి పాలనలో పట్టణానికి తాగునీటి సమస్య పరిష్కారం చేయలేక పోయారని మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని మళ్ళీ మనమే మరో రెండేళ్లలోపు పనులు పూర్తి చేసి పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య , పట్టణంలో డివైడర్లు ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అనంతరం మాండ్ర శివానందరెడ్డి, మాండ్ర ఉమాదేవి, ఎమ్మెల్యే జయసూర్యలకు మొల్ల రబ్బానీ , మొల్ల జాకీర్ లు గజ మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, కౌన్సిలర్ మొల్ల జాకీర్ హుస్సేన్, గుర్రాల భాస్కర్ రెడ్డి, మాండ్ర సురేంద్ర రెడ్డి, మాజీ ఎంపీపీ వీరం ప్రసాద్ రెడ్డి,లాయర్ జాకీర్, జమిల్, జనార్దన్, పలుచాని మహేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 100 రోజుల ప్రణాళిక లక్ష్యాలు ఇవ్వండి

జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గణియా



నంద్యాల, ఆగస్ట్ 07:-జిల్లాలోని రైతాంగం 75 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని వ్యవసాయ రంగాన్ని మరింత విస్తరించేందుకు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తీవ్ర కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 100 రోజుల ప్రణాళికలో భాగంగా వ్యవసాయం, ఉద్యానం, ఇరిగేషన్, పరిశ్రమలు, అటవీ, మైనింగ్, నీటి వనరులు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఎనర్జీ, పశు సంవర్ధకం, మత్స్య శాఖ, తదితర అంశాలపై అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ల సదస్సులో 100 రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన అంశాలపై దిశా నిర్దేశం చేశారని ఈమేరకు జిల్లాలో ప్రాధాన్యత రంగాలకు సంబంధించిన అన్ని శాఖలకు వంద రోజుల్లో చేపట్టాల్సిన పనులపై నివేదికలు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి 2.3 లక్షల హెక్టార్లలో మాత్రమే రైతులు సాగు చేసుకుంటున్నారని పంటన విత్తు విస్తీర్ణాన్ని 3 లక్షల హెక్టార్లు పెంచేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకొని సాధించేందుకు కృషి చేయాలన్నారు. కొంతమంది రైతులు ఒక పంటకే పరిమితమవుతున్నారని రెండు, మూడు పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. రైతులు ప్రోటీన్లతో కూడిన వరి నాట్లను సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ బుకింగ్ చేయాలన్నారు. అధునాతన వ్యవసాయ పద్ధతులు వినియోగించి రైతులకు ఖర్చులు తగ్గిస్తూ ఉత్పాదకత పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష ఎకరాలలో సాంప్రదాయ సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు అవసరమయ్యే ఇన్పుట్లను సకాలంలో సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నంద్యాల పట్టణంలో ఉన్న సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ లో మరమ్మత్తులకు అవసరమయ్యే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలన్నారు. జిల్లాకు కేటాయించిన 27 వేల సిసిఆర్సి కార్డులు విఆర్ఓ నుండి ప్రతి రైతు చేతికి వెళ్లడంతో పాటు పంట రుణాలు కూడా త్వరితగతిన మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశానికి సంబంధించి ఫైల్ సర్క్యులేట్ చేయాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కంప్యూటరైజేషన్ చేసి సామర్థ్యాన్ని పెంచడంతోపాటు నాబార్డ్ సహకారంతో రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సంఘాల గోడౌన్లను త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత సహకార సంఘాలకు అప్పగించాలన్నారు.పశు వైద్య సంచార వాహనాలను రైతుల ముంగిటకు తీసుకువెళ్లి పశు వైద్య చికిత్సలు అందించే కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని పశుసంవర్ధక శాఖ జెడిని ఆదేశించారు. పశుసంపదకు క్రమం తప్పకుండా రోగ నిరోధక టీకాలు వేయాలన్నారు. అవసరమైన ప్రదేశాల్లో పశుగ్రాస విత్తనాలను వేసి పంట ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కుక్కల బెడద తీవ్రంగా ఉన్న నేపథ్యంలో నివారణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.2500 హెక్టార్లలో బిందు తుంపర్ల సేద్యానికి సంబంధించి పరికరాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఏపీఎంఐపి పిడిని ఆదేశించారు. ఎరువులు క్రిమిసంహారక మందులను కూడా డ్రిప్ పరికరాల ద్వారా వేసే ప్రక్రియను రైతులలో అవగాహన కలిగించాలన్నారు. బిందు తుంపర్ల సేద్య నిర్వహణపై రైతులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు వందరోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టాలన్నారు.పండ్ల తోటల పెంపకంలో భాగంగా మహానంది సుగంధ అరటికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు కృషి చేయాలన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో శ్రీరంగాపురం గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ నంద్యాల సుబ్బమ్మ.




నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో రుద్రవరం మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించారు. బుధవారం గ్రామ సర్పంచ్ నంద్యాల సుబ్బమ్మ, టిడిపి నాయకుడు మాజీ సర్పంచ్ నంద్యాల నారాయణరెడ్డి మాట్లాడుతూ నంద్యాల డిపో నుంచి మహదేవపురం ,కోటకొండ, ఎల్లా వత్తుల ,కే కొత్తూరు, టీ కొట్టాల, గ్రామాల ప్రజల సౌకర్యం కోసము ఎమ్మెల్యే బస్సు సౌకర్యం కల్పించారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అలాగే బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విషపురుగు కాటు వేయడంతో రైతుకు అస్వస్థత.

నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతు.



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని పెద్ద కంబలూరు గ్రామానికి మధు అనే రైతు విషపురుగు కాటుతో అస్వస్థకు గురైనాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు మధు వ్యవసాయ కూలీ పనులతో జీవనం సాగించేవాడు అన్నారు. దినచర్యలో భాగంగా బుధవారం వెళ్లి తన పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటుండగా విషపురుగు కాటేసింది. గట్టిగా కేకలు వేయడంతో ఆ చుట్టుప్రక్కల ఉన్న రైతులు 108 కు సమాచారం అందించారు. ఆ ప్రభుత్వ వాహనంలో నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## బాధితులకు న్యాయ సహాయ సేవలపై ఓపెన్ హౌస్ చర్చ

రామకృష్ణ కళాశాలల డైరెక్టర్ జి హేమంత్ రెడ్డి

నంద్యాల ఆగస్టు 7పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ ఀ పీజీ కళాశాలలో బాధితులకు న్యాయ సహాయ సేవలపై ఓపెన్ హౌస్ చర్చ జరిగింది. బాధితులకు న్యాయసహాయ సేవలు అందించిన డైరెక్టర్ శ్రీ శ్రీ.జి.హేమంత్ రెడ్డి ఆహ్వానం ముఖ్య అతిథిగా నంద్యాల సివిల్ జడ్జి శ్రీ ఆది నారాయణ జూనియర్ కళాశాల అనేక ముఖ్యమైన అంశాలపై విద్యార్థులకు జ్ఞానోదయం కలిగించింది, భారతీయ చట్టాల ద్వారా వలసరాజ్యాల చట్టాలు వచ్చాయని అతను వివరంగా వివరించాడు ఎగ్జిక్యూటివ్ మరియు జ్యుడీషియరీ అతను జీరో ఎఫ్ఐఆర్ గురించి అవగాహనను సృష్టించాడు, అతను ఎలక్ట్రానిక్స్ ఎఫ్ఐఆర్ గురించి కూడా అవగాహనను కల్పించారు ఎలక్ట్రానిక్ ఎఫ్ఐఆర్ కొత్త చట్టాల ప్రయోజనాలను వివరించింది సెషన్స్ హాష్ విలువ అవగాహన కూడా సృష్టించబడింది, అతను హాష్ విలువ వీడియోలపై జ్ఞానోదయం చేసాడు అని కూడా చెప్పాడు సాక్ష్యాలను చిత్రీకరించే విధానం కూడా మార్చబడింది. వేదికపై ఉన్న ప్రముఖులు డైరెక్టర్ సర్ జి.హేమంత్ రెడ్డి ముఖ్య అతిథి యు. ఆది నారాయణ నంద్యాల ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రావణి కుమారి, సాదిక్ సర్, మోహన్‌రావు సర్ మరియు కరుణ మామ్ యు ఆది నారాయణ సర్వే ప్రకారం 16 కోట్ల మంది ప్రజలు భారతదేశంలో డ్రగ్స్‌కు బానిసైన అతను, మన దేశంలో యువత డ్రగ్స్‌ను ఎక్కువగా తీసుకుంటోందని, అతను కూడా ఎక్కువగా వాడుతున్నాడని చెప్పాడు హై క్లే ఆక్ట్ దిరికార్డ్ యాక్సిడెంట్. అతను కూడా చాలా చెప్పాడు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కూడా నమోదయ్యాయి. హైవేలో డ్రైవింగ్ చేస్తే హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని స్టూడెంట్స్ పాత కొత్త చట్టాన్ని మార్చే పరిజ్ఞానాన్ని పొందారు ఎఫ్ఐఆర్, ఎలక్ట్రానిక్ ఎఫ్ఐఆర్ మొదలైనవి అతను విద్యార్థికి సలహా ఇచ్చాడు ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ ఉ.ఆది నారాయణ గారికి హెల్మెట్ ధరించి సన్మానం చేయడం జరిగింది, అనంతరం ధన్యవాదాల ఓటుతో కార్యక్రమం ముగిసిందనీ తెలిపారు

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757